Mary Magdalene

మగ్దలేనే మరియ

అనువాదము: పృథ్వీరాజ్



మగ్దలేనే మరియ సువార్త

- పృథ్వీరాజ్

4వ అధ్యాయము

[సువార్త యొక్క 1, 2, 3వ అధ్యాయాలు మరియు 4వ అధ్యాయం లోని కొంతభాగం కలిగివున్న రాతప్రతి లోని 1 నుండి 6 పుటలు లుప్తమైనాయి. కావున విద్యమానపు వాక్యము 7వ పుట నుండి—4వ అధ్యాయములోని 21వ వచన ఉత్తరార్ధము నుండి—ప్రారంభమవుతుంది...]

. . . అప్పుడు పదార్థము నాశనం అవుతుందా లేదా?

22) రక్షకుడు చెప్పాడు: "సమస్త ప్రకృతి, అన్ని ఆకృతులు, అన్ని జీవులు ఒకదానిలో ఒకటి, ఒకదానితో ఒకటి ఉన్నాయి; మరియు అవి మళ్లీ వాటి స్వంత మూలాలలోకి పరిష్కరించబడతాయి.

23) ఎందుకంటే పదార్థము యొక్క తత్త్వము కేవలం దాని స్వంత తత్త్వము యొక్క మూలాలలోకి మాత్రమే పరిష్కరించబడుతుంది.

24) వినుటకు చెవులుగలవాడు వినునుగాక."

25) పేతురు అతనితో అన్నాడు, "నీవు మాకు అంతా వివరించావు గనుక, మాకు ఇది కూడా చెప్పుము: లోకము యొక్క పాపము ఏమిటి?"

26) "పాపము లేదు" అని రక్షకుడు చెప్పాడు, "కానీ, పాపము అని పిలువబడే వ్యభిచారము వంటి స్వభావం కలిగిన వాటిని మీరు చేయునప్పుడు మీరే పాపము చేసినవారవుదురు.

27) అందుకే అన్ని ప్రకృతుల యొక్క సారమును తిరిగి దాని మూలమునకు పునరుద్ధరించుటకు ఆ సమస్త ప్రకృతుల సారము యొద్దకును, మీ మధ్యలోనికిని మంచి వచ్చియున్నది."

28) అప్పుడు అతను కొనసాగించి చెప్పాడు, "అందుకే మీరు జబ్బుపడి మరణించెదరు, ఎందుకంటే మిమ్మలను స్వస్థపరచగల వాడిని మీరు కోల్పోయియున్నారు గనుక.

29) అర్థము చేసుకొనుటకు మనస్సుగలవాడు అర్థము చేసుకొనునుగాక.

30) పదార్థము అపూర్వమైన ఒక మోహావేశానికి జన్మనిచ్చెను, ఇది ప్రకృతికి విరుద్ధమైన ఒకదాని నుండి ముందుకు సాగెను. అప్పుడు దాని మొత్తం శరీరంలో ఒక అశాంతి ఏర్పడును.

31) అందుకే నేను మీతో చెప్పాను, ధైర్యంగా ఉండుడి, మరియు మీరు నిరుత్సాహపడినట్లయితే, ప్రకృతి యొక్క విభిన్న రూపాల సమక్షంలో ఉత్సాహాన్ని పొందుడి.

32) వినుటకు చెవులుగలవాడు వినునుగాక."

33) ఆశీర్వదించబడినవాడు ఇలా చెప్పినప్పుడు, అతను "మీకు శాంతి కలుగునుగాక. నా శాంతిని మీకొరకై మీరే స్వీకరించుడి" అని వారందరికీ నమస్కరించాడు.

34) ""ఇడిగో ఇక్కడనో" లేదా "అడిగో అక్కడనో" అని ఎవరూ మిమ్ములను మార్గభ్రష్టులుగా చేయకుండా జాగ్రత్త వహించుడి! ఎందుకంటే మనుష్యకుమారుడు మీలోనే ఉన్నాడు.

35) ఆయన వెంబడి అనుసరించుడి!

36) ఆయనను వెదకువారు ఆయనను కనుగొనెదరు.

37) ఇక వెళ్ళుడి; వెళ్ళి రాజ్యము యొక్క సువార్తను ప్రకటించుడి.

38) నేను మీకు నియమించిన వాటికంటెను మించిన ఏ నియమాలను విధించకుడి; మరియు మీరు దాని చేతనే నిర్బంధించబడకుండునట్లు ధర్మశాస్త్రాన్ని విధించేవాడిలాగా మీరు నిబంధనని విధించకుడి."

39) అతడు ఇలా చెప్పినప్పుడు అతడు వెళ్ళిపోయాడు.

5వ అధ్యాయము

1) కానీ వారు విచారమొందారు. "మేము అన్యజనుల యొద్దకు వెళ్లి మనుష్యకుమారుని రాజ్యము యొక్క సువార్తను ఎలా ప్రకటించెదము? వారు ఆయననే విడిచిపెట్టకపోతే మనల్ని ఎలా విడిచిపెట్టెదరు?" అని చెప్పుకొంటూ వారు బహుగా ఏడ్చారు.

2) అప్పుడు మరియ లేచి నిలబడి, అందరికీ అభివాదము చేసి, తన సహోదరులతో ఇలా చెప్పెను: "ఏడ్వకుడి, మరియు రోదించకుడి, ఇంకా అనిశ్చితితో ఉండకుడి; ఎందుకంటే ఆయన దయ సంపూర్ణముగా మీతో ఉండును, మరియు మిమ్మల్ని రక్షించును.

3) అంతకంటెను, మనము ఆయన గొప్పతనాన్ని స్తుతించెదము, ఎందుకంటే ఆయన మనల్ని సిద్ధం చేసి మనుష్యులుగా చేసెను."

4) మరియ ఇలా చెప్పినప్పుడు, ఆమె వారి హృదయాలను మంచి వైపు మరల్చెను, మరియు వారు రక్షకుని మాటలను చర్చించడం మొదలుపెట్టిరి.

5) పేతురు మరియతో ఇలా అనెను: "సహోదరి, మిగతా స్త్రీల కంటే రక్షకుడు నిన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నాడని మాకు తెలుసు.

6) నీకు తెలిసిన, నీకు గుర్తున్న రక్షకుని వచనాలలో మాకు తెలియని, మేము వినని వచనాలను మాకు చెప్పుము.

7) మరియ సమాధానమిచ్చి పలికెను: "మీ నుండి దాచబడినదానిని నేను మీకు ప్రకటించెదను.

8) మరియు ఆమె వారితో ఈ మాటలు చెప్పడం ప్రారంభించెను: "నేను," ఆమె చెప్పెను. "నేను ప్రభువును ఒక దర్శనంలో చూశాను, మరియు నేను ఆయనతో, "ప్రభువా, నేను ఈ రోజు మిమ్మల్ని ఒక దర్శనంలో చూశాను" అని చెప్పాను. ఆయన సమాధానం ఇస్తూ నాతో ఇలా అన్నాడు."

9) "నీవు నన్ను చూసి సందేహించకుండా ఉన్నందుకు ధన్యురాలివి. ఎందుకంటే మనస్సు ఎక్కడ ఉండునో అక్కడే నిధి ఉండును."

10) "నేను ఆయనతో, "ప్రభువా, దర్శనాన్ని చూసేవాడు దానిని ఎలా చూస్తాడు, జీవముద్వారానా లేక ఆత్మద్వారానా?" అని అడిగాను."

11) రక్షకుడు సమాధానమిచ్చి చెప్పెను: "అతను జీవముద్వారాగాని లేదా ఆత్మద్వారాగాని చూడక ఆ రెండింటి మధ్యన ఉన్న మనస్సు ద్వారా చూచును. దర్శనాన్ని చూసేది అదే. మరియు అది [...]

[రాతప్రతిలో 11 నుండి 14 పుటలు లుప్తమైనాయి.]

8వ అధ్యాయము

. . . అది.

10) మరియు కోరిక చెప్పెను: "నీవు దిగుట నేను చూడలేదు, కానీ ఇప్పుడు చూస్తే నీవు పైకి వెళ్లుచున్నావు. నువ్వు నాకు చెందినవాడివి, కాబట్టి ఎందుకు అబద్ధములాడుచున్నావు?

11) జీవము సమాధానమిచ్చి చెప్పెను: "నేను నిన్ను చూసితిని. నువ్వు నన్ను చూడలేదు, గుర్తించలేదు. నేను నీకు అంగీవలె సేవ చేసాను, మరియు నీవు నన్ను ఎరుగలేదు."

12) అది ఇది చెప్పినప్పుడు, అది(జీవము) బహుగా సంతోషించుచు వెళ్ళిపోయెను.

13) మళ్ళీ అది అజ్ఞానము అని పిలువబడే మూడవ శక్తి యొద్దకు వచ్చెను.

14) ఆ శక్తి ఆ జీవమును "నీవు ఎక్కడికి వెళ్లుచున్నావు?" అని ప్రశ్నించెను. "దుష్టత్వములో నీవు బంధించబడినావు. కానీ నీవు కట్టుబడియున్నావు; తీర్పు తీర్చవద్దు!"

15) మరియు జీవము చెప్పెను, "నేను తీర్పు తీర్చకపోయినను, నీవు నాకు ఎందుకు తీర్పుతీర్చుచుంటివి?

16) నేను బంధించకపోయినను బంధింపబడినాను.

17) నేను గుర్తించబడలేదు. కానీ నేను సర్వమూ, భూసంబంధమైన విషయాలు మరియు స్వర్గసంబంధమైనవి రెండూ కరిగిపోవుచున్నాయని గుర్తించియున్నాను."

18) జీవము మూడవ శక్తిని అధిగమించినప్పుడు, అది పైకి వెళ్లి, ఏడు రూపాలను ధరించిన నాల్గవ శక్తిని చూసెను.

19) మొదటి రూపము చీకటి, రెండవది కోరిక, మూడవది అజ్ఞానము, నాల్గవది మరణోత్సాహము, అయిదవది మాంసము యొక్క రాజ్యం, ఆరవది మాంసము యొక్క మూర్ఖమైన జ్ఞానము, ఏడవది క్రోధముతో కూడిన జ్ఞానము. ఇవి క్రోధము యొక్క ఏడు శక్తులు.

20) వారు జీవమును అడిగారు: "మనుష్యులను చంపినవాడా, ఎక్కడనుండి వచ్చుచున్నావు; లేదా అంతరిక్షాన్ని జయించినవాడా, ఎక్కడికి వెళ్ళుచున్నావు?"

21) జీవము సమాధానమిచ్చి చెప్పెను: "నన్ను బంధించునది చంపబడెను, మరియు నన్ను తిప్పికొట్టునది అధిగమించబడెను.

22) మరియు నా కోరిక అంతముచేయబడెను, మరియు అజ్ఞానము చనిపోయెను.

23) ఒకే యుగములో నేను ఒక ప్రపంచం నుండి, మరియు ఒక రకంనుండి మరొక రకంలోనికి, మరియు క్షణభంగురమైన విస్మృతియొక్క బంధనము నుండి విడుదల చేయబడితిని.

24) ఈ సమయము నుండి నేను ఈ యుగములో, ఈ ఋతువులో మిగిలిన సమయము వరకు మౌనములో పొందెదను."

9వ అధ్యాయము

1) మరియ ఇలా చెప్పినప్పుడు, ఆమె మౌనం వహించెను, ఎందుకంటే రక్షకుడు ఆమెతో ఈ అంశము వరకే మాట్లాడియున్నాడు గనుక.

2) అయితే అంద్రెయ సమాధానమిచ్చి తన సహోదరులతో ఇలా పలికెను: "ఆమె చెప్పినదాని గురించి మీరు ఏమి చెప్పాలనుకొనుచుంటిరో చెప్పుడి. కనీసం నేనైతే రక్షకుడు ఇలా చెప్పాడని నమ్మను. ఎందుకంటే ఈ బోధనలు ఖచ్చితంగా వింత ఆలోచనలు."

3) పేతురు సమాధానమిచ్చి ఈ విషయముల గురించే పలికెను.

4) అతడు రక్షకుని గురించి వారిని ప్రశ్నించెను: “ఆయన నిజంగా మనతో బహిరంగంగా మాటలాడకుండా ఒక స్త్రీతో వ్యక్తిగతంగా మాటలాడెనా? మనము వెనుతిరిగ వలెనా, మరియు అందరమూ ఆమె మాట వినవలెనా? ఆయన మన కంటే ఆమెనే ఇష్టపడుచున్నాడా?”

5) అప్పుడు మరియ దుఃఖించి పేతురుతో ఇలా పలికెను: “నా సోదరా, పేతురా, నీవు ఏమనుకొనుచున్నావు? నేను నా హృదయములోనే ఈ ఆలోచన చేసితినని, లేదా నేను రక్షకుని గురించి అసత్యము చెప్పుచున్నానని నీవు అనుకొనుచున్నావా?”

6) లేవి సమాధానమిచ్చి పేతురుతో ఇలా పలికెను: “పేతురు, నీవు ఎప్పటినుంచో ఎల్లప్పుడూ కోపిష్టివై ఉంటివి.

7) నేను ఇప్పుడు చూడగా మీరు విరోధుల వలె ఒక స్త్రీకి వ్యతిరేకంగా పోరాడుట చూచుచున్నాను.

8) అయితే, రక్షకుడు ఆమెను యోగ్యురాలిగా చేసిన, ఆమెను తిరస్కరించుటకు అస్సలు మీరు ఎవరు? నిశ్చయముగా ఆమె గురించి రక్షకునికి బాగా తెలియును కదా.

9) అందుచేతనే ఆయన ఆమెను మనకంటే ఎక్కువగా ప్రేమించాడు. అంతకంటే మనము సిగ్గునొంది, పరిపూర్ణమైన మనుష్యుని ధరించి, ఆయన మనలను ఆజ్ఞాపించినట్లుగా విడిపోయి, రక్షకుడు చెప్పినదాని నతిక్రమించి మరి ఏ ఇతర నియమాన్ని గాని లేదా ఇతర చట్టాన్ని గాని విధించకుండా సువార్తను ప్రకటించెదము.”

10) వారు ఇది విన్నప్పుడు ప్రకటించుటకును మరియు బోధించుటకును బయలుదేరిరి.



మగ్దలేనే మరియ సువార్త / The Gospel of Mary

- పృథ్వీరాజ్ / Prudhvi Raj

4వ అధ్యాయము / Chapter 4

[సువార్త యొక్క 1, 2, 3వ అధ్యాయాలు మరియు 4వ అధ్యాయం లోని కొంతభాగం కలిగివున్న రాతప్రతి లోని 1 నుండి 6 పుటలు లుప్తమైనాయి. కావున విద్యమానపు వాక్యము 7వ పుట నుండి—4వ అధ్యాయములోని 21వ వచన ఉత్తరార్ధము నుండి—ప్రారంభమవుతుంది...]

(Pages 1 to 6 of the manuscript, containing chapters 1 – 3, are lost. The extant text starts on page 7...)

. . . అప్పుడు పదార్థము నాశనం అవుతుందా లేదా?

. . . Will matter then be destroyed or not?

22) రక్షకుడు చెప్పాడు: "సమస్త ప్రకృతి, అన్ని ఆకృతులు, అన్ని జీవులు ఒకదానిలో ఒకటి, ఒకదానితో ఒకటి ఉన్నాయి; మరియు అవి మళ్లీ వాటి స్వంత మూలాలలోకి పరిష్కరించబడతాయి.

22) The Savior said, "All nature, all formations, all creatures exist in and with one another, and they will be resolved again into their own roots.

23) ఎందుకంటే పదార్థము యొక్క తత్త్వము కేవలం దాని స్వంత తత్త్వము యొక్క మూలాలలోకి మాత్రమే పరిష్కరించబడుతుంది.

23) For the nature of matter is resolved into the roots of its own nature alone.

24) వినుటకు చెవులుగలవాడు వినునుగాక."

24) He who has ears to hear, let him hear."

25) పేతురు అతనితో అన్నాడు, "నీవు మాకు అంతా వివరించావు గనుక, మాకు ఇది కూడా చెప్పుము: లోకము యొక్క పాపము ఏమిటి?"

25) Peter said to him, "Since you have explained everything to us, tell us this also: What is the sin of the world?"

26) "పాపము లేదు" అని రక్షకుడు చెప్పాడు, "కానీ, పాపము అని పిలువబడే వ్యభిచారము వంటి స్వభావం కలిగిన వాటిని మీరు చేయునప్పుడు మీరే పాపము చేసినవారవుదురు.

26) The Savior said "There is no sin, but it is you who make sin when you do the things that are like the nature of adultery, which is called sin.

27) అందుకే అన్ని ప్రకృతుల యొక్క సారమును తిరిగి దాని మూలమునకు పునరుద్ధరించుటకు ఆ సమస్త ప్రకృతుల సారము యొద్దకును, మీ మధ్యలోనికిని మంచి వచ్చియున్నది."

27) That is why the Good came into your midst, to the essence of every nature in order to restore it to its root."

28) అప్పుడు అతను కొనసాగించి చెప్పాడు, "అందుకే మీరు జబ్బుపడి మరణించెదరు, ఎందుకంటే మిమ్ములను స్వస్థపరచగల వాడిని మీరు కోల్పోయియున్నారు గనుక.

28) Then He continued and said, "That is why you become sick and die, for you are deprived of the one who can heal you.

29) అర్థము చేసుకొనుటకు మనస్సుగలవాడు అర్థము చేసుకొనునుగాక.

29) He who has a mind to understand, let him understand.

30) పదార్థము అపూర్వమైన ఒక మోహావేశానికి జన్మనిచ్చెను, ఇది ప్రకృతికి విరుద్ధమైన ఒకదాని నుండి ముందుకు సాగెను. అప్పుడు దాని మొత్తం శరీరంలో ఒక అశాంతి ఏర్పడును.

30) Matter gave birth to a passion that has no equal, which proceeded from something contrary to nature. Then there arises a disturbance in its whole body.

31) అందుకే నేను మీతో చెప్పాను, ధైర్యంగా ఉండుడి, మరియు మీరు నిరుత్సాహపడినట్లయితే, ప్రకృతి యొక్క విభిన్న రూపాల సమక్షంలో ఉత్సాహాన్ని పొందుడి.

31) That is why I said to you, Be of good courage, and if you are discouraged be encouraged in the presence of the different forms of nature.

32) వినుటకు చెవులుగలవాడు వినునుగాక."

32) He who has ears to hear, let him hear."

33) ఆశీర్వదించబడినవాడు ఇలా చెప్పినప్పుడు, అతను "మీకు శాంతి కలుగునుగాక. నా శాంతిని మీకొరకై మీరే స్వీకరించుడి" అని వారందరికీ నమస్కరించాడు.

33) When the Blessed One had said this, He greeted them all saying, "Peace be with you. Receive my peace unto yourselves.

34) ""ఇడిగో ఇక్కడనో" లేదా "అడిగో అక్కడనో" అని ఎవరూ మిమ్ములను మార్గభ్రష్టులుగా చేయకుండా జాగ్రత్త వహించుడి! ఎందుకంటే మనుష్యకుమారుడు మీలోనే ఉన్నాడు.

34) Beware that no one lead you astray saying Lo here or lo there! For the Son of Man is within you.

35) ఆయన వెంబడి అనుసరించుడి!

35) Follow after Him!

36) ఆయనను వెదకువారు ఆయనను కనుగొనెదరు.

36) Those who seek Him will find Him.

37) ఇక వెళ్ళుడి; వెళ్ళి రాజ్యము యొక్క సువార్తను ప్రకటించుడి.

37) Go then and preach the gospel of the Kingdom.

38) నేను మీకు నియమించిన వాటికంటెను మించిన ఏ నియమాలను విధించకుడి; మరియు మీరు దాని చేతనే నిర్బంధించబడకుండునట్లు ధర్మశాస్త్రాన్ని విధించేవాడిలాగా మీరు నిబంధనని విధించకుడి."

38) Do not lay down any rules beyond what I appointed you, and do not give a law like the lawgiver lest you be constrained by it."

39) అతడు ఇలా చెప్పినప్పుడు అతడు వెళ్ళిపోయాడు.

39) When He said this He departed.

5వ అధ్యాయము / Chapter 5

1) కానీ వారు విచారమొందారు. "మేము అన్యజనుల యొద్దకు వెళ్ళి మనుష్యకుమారుని రాజ్యము యొక్క సువార్తను ఎలా ప్రకటించెదము? వారు ఆయననే విడిచిపెట్టకపోతే మనల్ని ఎలా విడిచిపెట్టెదరు?" అని చెప్పుకొంటూ వారు బహుగా ఏడ్చారు.

1) But they were grieved. They wept greatly, saying, How shall we go to the Gentiles and preach the gospel of the Kingdom of the Son of Man? If they did not spare Him, how will they spare us?

2) అప్పుడు మరియ లేచి నిలబడి, అందరికీ అభివాదము చేసి, తన సహోదరులతో ఇలా చెప్పెను: "ఏడ్వకుడి, మరియు రోదించకుడి, ఇంకా అనిశ్చితితో ఉండకుడి; ఎందుకంటే ఆయన దయ సంపూర్ణముగా మీతో ఉండును, మరియు మిమ్మల్ని రక్షించును.

2) Then Mary stood up, greeted them all, and said to her brethren, "Do not weep and do not grieve nor be irresolute, for His grace will be entirely with you and will protect you.

3) అంతకంటెను, మనము ఆయన గొప్పతనాన్ని స్తుతించెదము, ఎందుకంటే ఆయన మనల్ని సిద్ధం చేసి మనుష్యులుగా చేసెను."

3) But rather, let us praise His greatness, for He has prepared us and made us into Men."

4) మరియ ఇలా చెప్పినప్పుడు, ఆమె వారి హృదయాలను మంచి వైపు మరల్చెను, మరియు వారు రక్షకుని మాటలను చర్చించడం మొదలుపెట్టిరి.

4) When Mary said this, she turned their hearts to the Good, and they began to discuss the words of the Savior.

5) పేతురు మరియతో ఇలా అనెను: "సహోదరి, మిగతా స్త్రీల కంటే రక్షకుడు నిన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నాడని మాకు తెలుసు.

5) Peter said to Mary, Sister we know that the Savior loved you more than the rest of woman.

6) నీకు తెలిసిన, నీకు గుర్తున్న రక్షకుని వచనాలలో మాకు తెలియని, మేము వినని వచనాలను మాకు చెప్పుము.

6) Tell us the words of the Savior which you remember which you know, but we do not, nor have we heard them.

7) మరియ సమాధానమిచ్చి పలికెను: "మీ నుండి దాచబడినదానిని నేను మీకు ప్రకటించెదను.

7) Mary answered and said, "What is hidden from you I will proclaim to you.

8) మరియు ఆమె వారితో ఈ మాటలు చెప్పడం ప్రారంభించెను: "నేను," ఆమె చెప్పెను. "నేను ప్రభువును ఒక దర్శనంలో చూశాను, మరియు నేను ఆయనతో, "ప్రభువా, నేను ఈ రోజు మిమ్మల్ని ఒక దర్శనంలో చూశాను" అని చెప్పాను. ఆయన సమాధానం ఇస్తూ నాతో ఇలా అన్నాడు."

8) And she began to speak to them these words: "I," she said, "I saw the Lord in a vision and I said to Him, Lord I saw you today in a vision. He answered and said to me,"

9) "నీవు నన్ను చూసి సందేహించకుండా ఉన్నందుకు ధన్యురాలివి. ఎందుకంటే మనస్సు ఎక్కడ ఉండునో అక్కడే నిధి ఉండును."

9) "Blessed are you that you did not waver at the sight of Me. For where the mind is there is the treasure."

10) "నేను ఆయనతో, "ప్రభువా, దర్శనాన్ని చూసేవాడు దానిని ఎలా చూస్తాడు, జీవముద్వారానా లేక ఆత్మద్వారానా?" అని అడిగాను."

10) "I said to Him, "Lord, how does he who sees the vision see it, through the soul or through the spirit?""

11) రక్షకుడు సమాధానమిచ్చి చెప్పెను: "అతను జీవముద్వారాగాని లేదా ఆత్మద్వారాగాని చూడక ఆ రెండింటి మధ్యన ఉన్న మనస్సు ద్వారా చూచును. దర్శనాన్ని చూసేది అదే. మరియు అది [...]

11) The Savior answered and said, "He does not see through the soul nor through the spirit, but the mind that is between the two that is what sees the vision and it is" [...]

[రాతప్రతిలో 11 నుండి 14 పుటలు లుప్తమైనాయి.]

(pages 11 – 14 are missing from the manuscript)

8వ అధ్యాయము / Chapter 8

. . . అది.

. . . it.

10) మరియు కోరిక చెప్పెను: "నీవు దిగుట నేను చూడలేదు, కానీ ఇప్పుడు చూస్తే నీవు పైకి వెళ్లుచున్నావు. నువ్వు నాకు చెందినవాడివి, కాబట్టి ఎందుకు అబద్ధములాడుచున్నావు?

10) And desire said, "I did not see you descending, but now I see you ascending. Why do you lie since you belong to me?"

11) జీవము సమాధానమిచ్చి చెప్పెను: “నేను నిన్ను చూసితిని. నువ్వు నన్ను చూడలేదు, గుర్తించలేదు. నేను నీకు అంగీవలె సేవ చేసాను, మరియు నీవు నన్ను ఎరుగలేదు.”

11) The soul answered and said, “I saw you. You did not see me nor recognize me. I served you as a garment and you did not know me.”

12) అది ఇది చెప్పినప్పుడు, అది(జీవము) బహుగా సంతోషించుచు వెళ్ళిపోయెను.

12) When it said this, it (the soul) went away rejoicing greatly.

13) మళ్ళీ అది అజ్ఞానము అని పిలువబడే మూడవ శక్తి యొద్దకు వచ్చెను.

13) Again it came to the third power, which is called ignorance.

14) ఆ శక్తి ఆ జీవమును “నీవు ఎక్కడికి వెళ్లుచున్నావు?” అని ప్రశ్నించెను. “దుష్టత్వములో నీవు బంధించబడినావు. కానీ నీవు కట్టుబడియున్నావు; తీర్పు తీర్చవద్దు!”

14) The power questioned the soul, saying, “Where are you going? In wickedness are you bound. But you are bound; do not judge!”

15) మరియు జీవము చెప్పెను, “నేను తీర్పు తీర్చకపోయినను, నీవు నాకు ఎందుకు తీర్పుతీర్చుచుంటివి?

15) And the soul said, “Why do you judge me, although I have not judged?

16) నేను బంధించకపోయినను బంధింపబడినాను.

16) I was bound, though I have not bound.

17) నేను గుర్తించబడలేదు. కానీ నేను సర్వమూ, భూసంబంధమైన విషయాలు మరియు స్వర్గసంబంధమైనవి రెండూ కరిగిపోవుచున్నాయని గుర్తించియున్నాను.”

17) I was not recognized. But I have recognized that the All is being dissolved, both the earthly things and the heavenly.”

18) జీవము మూడవ శక్తిని అధిగమించినప్పుడు, అది పైకి వెళ్లి, ఏడు రూపాలను ధరించిన నాల్గవ శక్తిని చూసెను.

18) When the soul had overcome the third power, it went upwards and saw the fourth power, which took seven forms.

19) మొదటి రూపము చీకటి, రెండవది కోరిక, మూడవది అజ్ఞానము, నాల్గవది మరణోత్సాహము, అయిదవది మాంసము యొక్క రాజ్యం, ఆరవది మాంసము యొక్క మూర్ఖమైన జ్ఞానము, ఏడవది క్రోధముతో కూడిన జ్ఞానము. ఇవి క్రోధము యొక్క ఏడు శక్తులు.

19) The first form is darkness, the second desire, the third ignorance, the fourth is the excitement of death, the fifth is the kingdom of the flesh, the sixth is the foolish wisdom of flesh, the seventh is the wrathful wisdom. These are the seven powers of wrath.

20) వారు జీవమును అడిగారు: "మనుష్యులను చంపినవాడా, ఎక్కడనుండి వచ్చుచున్నావు; లేదా అంతరిక్షాన్ని జయించినవాడా, ఎక్కడికి వెళ్ళుచున్నావు?"

20) They asked the soul, "Whence do you come slayer of men, or where are you going, conqueror of space?"

21) జీవము సమాధానమిచ్చి చెప్పెను: "నన్ను బంధించునది చంపబడెను, మరియు నన్ను తిప్పికొట్టునది అధిగమించబడెను.

21) The soul answered and said, "What binds me has been slain, and what turns me about has been overcome,

22) మరియు నా కోరిక అంతముచేయబడెను, మరియు అజ్ఞానము చనిపోయెను.

22) and my desire has been ended, and ignorance has died.

23) ఒకే యుగములో నేను ఒక ప్రపంచం నుండి, మరియు ఒక రకంనుండి మరొక రకంలోనికి, మరియు క్షణభంగురమైన విస్మృతియొక్క బంధనము నుండి విడుదల చేయబడితిని.

23) In a aeon I was released from a world, and in a Type from a type, and from the fetter of oblivion which is transient.

24) ఈ సమయము నుండి నేను ఈ యుగములో, ఈ ఋతువులో మిగిలిన సమయము వరకు మౌనములో పొందెదను."

24) From this time on will I attain to the rest of the time, of the season, of the aeon, in silence.

9వ అధ్యాయము / Chapter 9

1) మరియ ఇలా చెప్పినప్పుడు, ఆమె మౌనం వహించెను, ఎందుకంటే రక్షకుడు ఆమెతో ఈ అంశము వరకే మాట్లాడియున్నాడు గనుక.

1) When Mary had said this, she fell silent, since it was to this point that the Savior had spoken with her.

2) అయితే అంద్రెయ సమాధానమిచ్చి తన సహోదరులతో ఇలా పలికెను: “ఆమె చెప్పినదాని గురించి మీరు ఏమి చెప్పాలనుకొనుచుంటిరో చెప్పుడి. కనీసం నేనైతే రక్షకుడు ఇలా చెప్పాడని నమ్మను. ఎందుకంటే ఈ బోధనలు ఖచ్చితంగా వింత ఆలోచనలు.”

2) But Andrew answered and said to the brethren, “Say what you wish to say about what she has said. I at least do not believe that the Savior said this. For certainly these teachings are strange ideas.”

3) పేతురు సమాధానమిచ్చి ఈ విషయముల గురించే పలికెను.

3) Peter answered and spoke concerning these same things.

4) అతడు రక్షకుని గురించి వారిని ప్రశ్నించెను: “ఆయన నిజంగా మనతో బహిరంగంగా మాటలాడకుండా ఒక స్త్రీతో వ్యక్తిగతంగా మాటలాడెనా? మనము వెనుతిరిగ వలెనా, మరియు అందరమూ ఆమె మాట వినవలెనా? ఆయన మన కంటే ఆమెనే ఇష్టపడుచున్నాడా?”

4) He questioned them about the Savior: “Did He really speak privately with a woman and not openly to us? Are we to turn about and all listen to her? Did He prefer her to us?”

5) అప్పుడు మరియ దుఃఖించి పేతురుతో ఇలా పలికెను: “నా సోదరా, పేతురా, నీవు ఏమనుకొనుచున్నావు? నేను నా హృదయములోనే ఈ ఆలోచన చేసితినని, లేదా నేను రక్షకుని గురించి అసత్యము చెప్పుచున్నానని నీవు అనుకొనుచున్నావా?”

5) Then Mary wept and said to Peter, “My brother Peter, what do you think? Do you think that I have thought this up myself in my heart, or that I am lying about the Savior?”

6) లేవి సమాధానమిచ్చి పేతురుతో ఇలా పలికెను: “పేతురు, నీవు ఎప్పటినుంచో ఎల్లప్పుడూ కోపిష్టివై ఉంటివి.

6) Levi answered and said to Peter, “Peter, you have always been hot-tempered.

7) నేను ఇప్పుడు చూడగా మీరు విరోధుల వలె ఒక స్త్రీకి వ్యతిరేకంగా పోరాడుట చూచుచున్నాను.

7) Now I see you contending against the woman like the adversaries.

8) అయితే, రక్షకుడు ఆమెను యోగ్యురాలిగా చేసిన, ఆమెను తిరస్కరించుటకు అస్సలు మీరు ఎవరు? నిశ్చయముగా ఆమె గురించి రక్షకునికి బాగా తెలియును కదా.

8) But if the Savior made her worthy, who are you indeed to reject her? Surely the Savior knows her very well.

9) అందుచేతనే ఆయన ఆమెను మనకంటే ఎక్కువగా ప్రేమించాడు. అంతకంటే మనము సిగ్గునొంది, పరిపూర్ణమైన మనుష్యుని ధరించి, ఆయన మనలను ఆజ్ఞాపించినట్లుగా విడిపోయి, రక్షకుడు చెప్పినదాని నతిక్రమించి మరి ఏ ఇతర నియమాన్ని గాని లేదా ఇతర చట్టాన్ని గాని విధించకుండా సువార్తను ప్రకటించెదము."

9) That is why He loved her more than us. Rather let us be ashamed and put on the perfect Man, and separate as He commanded us and preach the gospel, not laying down any other rule or other law beyond what the Savior said."

10) వారు ఇది విన్నప్పుడు ప్రకటించుటకును మరియు బోధించుటకును బయలుదేరిరి.

10) And when they heard this they began to go forth to proclaim and to preach.

ⒺⓃⒹ

a

బైబిల్ లో మగ్దలేనే మరియ ఉన్న సందర్భాలు / Instances of Mary Magdalene in the Bible

మత్తయి 27:56– 51అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను; భూమి వణకెను;
బండలు బద్ద లాయెను; 52సమాధులు తెరవబడెను; నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెను.
53వారు సమాధు లలోనుండి బయటికి వచ్చి ఆయన లేచినతరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు
అగపడిరి. 54శతాధిపతియు అతనితో కూడ యేసునకు కావలి యున్నవారును, భూకంపమును జరిగిన
కార్యములన్నిటిని చూచి, మిక్కిలి భయపడి “నిజముగా ఈయన దేవుని కుమారుడని” చెప్పు కొనిరి. 55యేసునకు
ఉపచారము చేయుచు గలిలయ నుండి ఆయనను వెంబడించిన అనేకమంది స్త్రీలు అక్కడ దూరమునుండి
చూచుచుండిరి. 56వారిలో **మగ్దలేనే మరియ**యు, యాకోబు యోసే అనువారి తల్లియైన మరియయు, జెబెదయి
కుమారుల తల్లియు ఉండిరి.

Matthew 27:56– 51And, behold, the veil of the temple was rent in twain from the
top to the bottom; and the earth did quake, and the rocks rent; 52And the graves
were opened; and many bodies of the saints which slept arose, 53And came out of
the graves after his resurrection, and went into the holy city, and appeared unto
many. 54Now when the centurion, and they that were with him, watching Jesus,
saw the earthquake, and those things that were done, they feared greatly, saying,
“Truly this was the Son of God.” 55And many women were there beholding afar off,
which followed Jesus from Galilee, ministering unto him: 56Among which
was Mary Magdalene, and Mary the mother of James and Joses, and the mother
of Zebedee's children.

మత్తయి 27:61– 57యేసు శిష్యుడుగానున్న అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు
సాయంకాలమైనప్పుడు వచ్చి 58పిలాతు నొద్దకు వెళ్లి, “యేసు దేహమును తనకిమ్మని” అడుగగా, పిలాతు దానిని
అతని కప్పగింప నాజ్ఞాపించెను. 59యోసేపు ఆ దేహమును తీసికొని శుభ్రమైన నారబట్టతో చుట్టి 60తాను రాతిలో
తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో దానిని ఉంచి, సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్లిపోయెను.
61**మగ్దలేనే మరియ**యు, వేరొక మరి యయు, అక్కడనే సమాధికి ఎదురుగా కూర్చుండియుండిరి.

Matthew 27:61– 57When the even was come, there came a rich man
of Arimathæa, named Joseph, who also himself was Jesus' disciple: 58He went
to Pilate, and begged the body of Jesus. Then Pilate commanded the body to be

delivered. 59 And when Joseph had taken the body, he wrapped it in a clean linen cloth, 60 And laid it in his own new tomb, which he had hewn out in the rock: and he rolled a great stone to the door of the sepulchre, and departed. 61 And there was Mary Magdalene, and the other Mary, sitting over against the sepulchre.

మత్తయి 28:1– విశ్రాంతిదినము గడచిపోయిన తరువాత ఆదివారమున, తెల్లవారుచుండగా **మగ్దలేనే మరియ**యు వేరొక మరియయు సమాధిని చూడవచ్చిరి. 2 ఇదిగో ప్రభువు దూత పరలోకమునుండి దిగివచ్చి, రాయి పొర్లించి దాని మీద కూర్చుండెను; అప్పుడు మహాభూకంపము కలిగెను.

Matthew 28:1– In the end of the sabbath, as it began to dawn toward the first day of the week, came Mary Magdalene and the other Mary to see the sepulchre. 2 And, behold, there was a great earthquake: for the angel of the Lord descended from heaven, and came and rolled back the stone from the door, and sat upon it.

మత్తయి 28:8– 5 దూత ఆ స్త్రీలను చూచి "మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును; 6 ఆయన ఇక్కడ లేడు; తాను చెప్పినట్టే ఆయన లేచి యున్నాడు; రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి 7 త్వరగా వెళ్లి, ఆయన మృతులలోనుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి; ఇదిగో ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్లు చున్నాడు, అక్కడ మీరు ఆయనను చూతురు; ఇదిగో మీతో చెప్పితి" ననెను. 8 **వారు** భయముతోను మహా ఆనందముతోను సమాధియొద్దనుండి త్వరగా వెళ్లి ఆయన శిష్యులకు ఆ వర్తమానము తెలుప పరుగెత్తుచుండగా 9 యేసు వారిని ఎదుర్కొని "మీకు శుభమని" చెప్పెను. **వారు** ఆయనయొద్దకు వచ్చి, ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కగా 10 యేసు "భయపడకుడి; మీరు వెళ్లి, నా సహోదరులు గలిలయకు వెళ్లవలెననియు, వారక్కడ నన్ను చూతురనియు వారికి తెలుపుడనెను." 11 **వారు** వెళ్లుచుండగా కావలివారిలో కొందరు పట్టణము లోనికి వచ్చి జరిగిన సంగతులన్నిటిని ప్రధాన యాజకులతో చెప్పిరి.

Matthew 28:8– 5 And the angel answered and said unto the women, "Fear not ye: for I know that ye seek Jesus, which was crucified. 6 He is not here: for he is risen, as he said. Come, see the place where the Lord lay. 7 And go quickly, and tell his disciples that he is risen from the dead; and, behold, he goeth before you into Galilee; there shall ye see him: lo, I have told you." 8 And they departed quickly from the sepulchre with fear and great joy; and did run to bring his disciples word. 9 And as they went to tell his disciples, behold, Jesus met them, saying, "All hail." And they

came and held him by the feet, and worshipped him. 10Then said Jesus unto
them, “Be not afraid: go tell my brethren that they go into Galilee, and there shall
they see me.” 11Now when they were going, behold, some of the watch came into the
city, and shewed unto the chief priests all the things that were done.

మార్కు 15:40– 37అంతట యేసు గొప్ప కేకవేసి ప్రాణము విడిచెను. 38అప్పుడు దేవాలయపు తెర పైనుండి
క్రిందివరకు రెండుగా చినిగెను. 39ఆయన కెదురుగా నిలిచియున్న శతాధిపతి ఆయన ఈలాగు ప్రాణము
విడుచుట చూచి “నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడే” అని చెప్పెను. కొందరు స్త్రీలు దూరమునుండి
చూచుచుండిరి. 40వారిలో **మగ్దలేనే మరియ**యు, చిన్నయాకోబు యోసే అనువారి తల్లియైన మరియయు,
సలోమేయు ఉండిరి. 41ఆయన గలిలయలో ఉన్నప్పుడు వీరాయనను వెంబడించి ఆయనకు పరిచారము
చేసినవారు. వీరు కాక ఆయనతో యెరూషలేమునకు వచ్చిన ఇతర స్త్రీల నేకులును వారిలో ఉండిరి.

Mark 15:40– 37And Jesus cried with a loud voice, and gave up the ghost. 38And
the veil of the temple was rent in twain from the top to the bottom. 39And when the
centurion, which stood over against him, saw that he so cried out, and gave up the
ghost, he said, “Truly this man was the Son of God.” 40There were also women
looking on afar off: among whom was Mary Magdalene, and Mary the mother
of James the less and of Joses, and Salome; 41(Who also, when he was in Galilee,
followed him, and ministered unto him;) and many other women which came up
with him unto Jerusalem.

మార్కు 15:47– 44పిలాతు “ఆయన ఇంతలోనే చనిపోయెనా” అని ఆశ్చర్యపడి యొక శతాధిపతిని తన
యొద్దకు పిలిపించి “ఆయన ఇంతలోనే చనిపోయెనా?” అని అతని నడిగెను. 45శతాధిపతివలన సంగతి
తెలిసికొని, యోసేపునకు ఆ శవము నప్పగించెను. 46అతడు నారబట్ట కొని, ఆయనను దింపి, ఆ బట్టతో చుట్టి,
బండలో తొలిపించిన సమాధియందు ఆయనను పెట్టి ఆ సమాధి ద్వారమునకు రాయి పొర్లించెను. 47**మగ్దలేనే
మరియ**యు యోసే తల్లియైన మరియయు ఆయన యుంచబడిన చోటు చూచిరి.

Mark 15:47– 44And Pilate marvelled if he were already dead: and calling unto
him the centurion, he asked him whether he had been any while dead. 45And when
he knew it of the centurion, he gave the body to Joseph. 46And he bought fine linen,
and took him down, and wrapped him in the linen, and laid him in a sepulchre which

was hewn out of a rock, and rolled a stone unto the door of the sepulchre.
47 And Mary Magdalene and Mary the mother of Joses beheld where he was laid.

మార్కు 16:1– విశ్రాంతిదినము గడచిపోగానే **మగ్దలేనే మరియ**యు, యాకోబు తల్లియైన మరియయు
సలోమేయు వచ్చి, ఆయనకు పూయవలెనని సుగంధద్రవ్యములు కొనిరి. 2 వారు ఆదివారమున పెందలకడ (లేచి,
బయలుదేరి) సూర్యోదయమైనప్పుడు సమాధియొద్దకు వచ్చుచుండగా, 3 "సమాధి ద్వారమునుండి మనకొరకు ఆ
రాయి యెవడు పొర్లించునని" ఒకరితో ఒకరు చెప్పుకొనుచుండిరి. 4 వారు వచ్చి కన్నులెత్తిచూడగా, రాయి
పొర్లింపబడి యుండుట చూచిరి. ఆ రాయి యెంతో పెద్దది. 5 అప్పుడు వారు సమాధిలో ప్రవేశించి, తెల్లని
నిలువుటంగీ ధరించు కొనియున్న యొక పడుచువాడు కుడివైపున కూర్చుండుట చూచి మిగుల కలవరపడిరి.

Mark 16:1– And when the sabbath was past, Mary Magdalene, and Mary the
mother of James, and Salome, had bought sweet spices, that they might come and
anoint him. 2 And very early in the morning the first day of the week, they came
unto the sepulchre at the rising of the sun. 3 And they said among themselves, "Who
shall roll us away the stone from the door of the sepulchre?" 4 And when they looked,
they saw that the stone was rolled away: for it was very great. 5 And entering into
the sepulchre, they saw a young man sitting on the right side, clothed in a long
white garment; and they were affrighted.

మార్కు 16:8– 6 అందు కతడుకలవర పడకుడి సిలువ వేయబడిన నజరేయుడగు యేసును మీరు
వెదకుచున్నారు; ఆయన లేచియున్నాడు, ఇక్కడ లేడు; వారు ఆయనను ఉంచిన స్థలము చూడుడి. 7 మీరు వెళ్లి
ఆయన మీకంటె ముందుగా గలిలయలోనికి వెళ్లుచున్నా డనియు, ఆయన మీతో చెప్పినట్టు అక్కడ మీరు
ఆయనను చూతురనియు ఆయన శిష్యులతోను పేతురు తోను చెప్పుడనెను. 8 వారు బయటకు వచ్చి, విస్మయము
నొంది వణకుచు సమాధియొద్దనుండి పారిపోయిరి; వారు భయపడినందున ఎవనితో ఏమియు చెప్ప లేదు.

Mark 16:8– 6 And he saith unto them, Be not affrighted: Ye
seek Jesus of Nazareth, which was crucified: he is risen; he is not here: behold the
place where they laid him. 7 But go your way, tell his disciples and Peter that he
goeth before you into Galilee: there shall ye see him, as he said unto you. 8 And they
went out quickly, and fled from the sepulchre; for they trembled and were amazed:
neither said they any thing to any man; for they were afraid.

మార్కు 16:9– 9ఆదివారము తెల్లవారినప్పుడు యేసు లేచి, తాను ఏడు దయ్యములను వెళ్లగొట్టిన **మగ్దలేనే మరియ**కు మొదట కనబడెను. 10ఆయనతో ఉండినవారు దుఃఖపడి యేడ్చు చుండగా ఆమె వెళ్లి ఆ సంగతి వారికి తెలియ జేసెను గాని, 11ఆయన బ్రదికియున్నాడనియు ఆమెకు కనబడె ననియు వారు విని నమ్మకపోయిరి.

Mark 16:9– 9Now when Jesus was risen early the first day of the week, he appeared first to Mary Magdalene, out of whom he had cast seven devils. 10And she went and told them that had been with him, as they mourned and wept. 11And they, when they had heard that he was alive, and had been seen of her, believed not.

లూకా 8:2– వెంటనే ఆయన దేవుని రాజ్యసువార్తను తెలుపుచు, ప్రకటించుచు, ప్రతి పట్టణములోను ప్రతి గ్రామము లోను సంచారము చేయుచుండగా 2పండ్రెండుమంది శిష్యులును, అపవిత్రాత్మలును వ్యాధులును పోగొట్టబడిన కొందరు స్త్రీలును, అనగా *ఏడు దయ్యములు వదలి పోయిన* **మగ్దలేనే అనబడిన మరియ**యు, హేరోదు యొక్క గృహనిర్వాహకుడగు కూజా భార్యయగు యోహన్నయు, సూసన్నయు ఆయనతో కూడ ఉండిరి. 3వీరును ఇతరు లనేకులును, తమకు కలిగిన ఆస్తితో వారికి ఉపచారము చేయుచు వచ్చిరి.

Luke 8:2– And it came to pass afterward, that he went throughout every city and village, preaching and shewing the glad tidings of the kingdom of God: and the twelve were with him, 2And certain women, which had been healed of evil spirits and infirmities, Mary called Magdalene, out of whom went seven devils, 3And Joanna the wife of Chuza Herod's steward, and Susanna, and many others, which ministered unto him of their substance.

లూకా 23:49– 45సూర్యుడు అదృశ్యుడాయెను; గర్భాలయపు తెర నడిమికి చినిగెను. 46అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి “తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను.” ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను. 47శతాధిపతి జరిగినది చూచి “ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని” చెప్పి దేవుని మహిమపరచెను. 48చూచుటకై కూడివచ్చిన ప్రజలందరు జరిగిన కార్యములు చూచి, రొమ్ము కొట్టు కొనుచు తిరిగి వెళ్లిరి. 49ఆయనకు నెళవైనవారందరును, గలిలయనుండి ఆయనను వెంబడించిన స్త్రీలును దూరముగా నిలుచుండి వీటిని చూచుచుండిరి.

Luke 23:49– 45And the sun was darkened, and the veil of the temple was rent in the midst. 46And when Jesus had cried with a loud voice, he said, “Father, into thy hands I commend my spirit” and having said thus, he gave up the ghost. 47Now when the centurion saw what was done, he glorified God, saying, “Certainly this

was a righteous man.” 48 And all the people that came together to that sight, beholding the things which were done, smote their breasts, and returned. 49 And all his acquaintance, and the women that followed him from Galilee, stood afar off, beholding these things.

లూకా 23:55– 52 అతడు పిలాతునొద్దకు వెళ్లి, యేసు దేహము (తనకిమ్మని) అడుగుకొని 53 దానిని క్రిందికి దించి, సన్నపు నారబట్టతో చుట్టి, తొలిచిన రాతి సమాధిలో ఉంచెను. అందులో ఎవడును అంతకు మునుపెప్పుడును ఉంచబడలేదు. 54 ఆ దినము సిద్ధపరచు దినము; విశ్రాంతి దినారంభము కావచ్చెను. 55 అప్పుడు గలిలయనుండి ఆయనతో కూడ వచ్చిన స్త్రీలు వెంట వెళ్లి ఆ సమాధిని, ఆయన దేహము ఏలాగుంచబడెనో చూచి 56 తిరిగి వెళ్లి, సుగంధ ద్రవ్యములను పరిమళ తైలములను సిద్ధపరచి, ఆజ్ఞచొప్పున విశ్రాంతిదినమున తీరికగా ఉండిరి.

Luke 23:55– 52 This man went unto Pilate, and begged the body of Jesus. 53 And he took it down, and wrapped it in linen, and laid it in a sepulchre that was hewn in stone, wherein never man before was laid. 54 And that day was the preparation, and the sabbath drew on. 55 And the women also, which came with him from Galilee, followed after, and beheld the sepulchre, and how his body was laid. 56 And they returned, and prepared spices and ointments; and rested the sabbath day according to the commandment.

లూకా 24:1– ఆదివారమున తెల్లవారుచుండగా (ఆ స్త్రీలు) తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసికొని సమాధి యొద్దకు వచ్చి 2 సమాధిముందర ఉండిన రాయి దొరలింప బడియుండుట చూచి లోపలికి వెళ్లిరి గాని 3 ప్రభువైన యేసు దేహము వారికి కనబడలేదు. 4 ఇందునుగూర్చి వారికేమియు తోచకయుండగా, ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలువబడిరి. 5 వారు భయపడి ముఖములను నేల మోపి యుండగా “మీరు సజీవుడైన వానిని మీ రెందుకు మృతులలో వెదకుచున్నారు?”

Luke 24:1– Now upon the first day of the week, very early in the morning, they came unto the sepulchre, bringing the spices which they had prepared, and certain others with them. 2 And they found the stone rolled away from the sepulchre. 3 And they entered in, and found not the body of the Lord Jesus. 4 And it came to pass, as they were much perplexed thereabout, behold, two men stood by them in shining

garments: [5]And as they were afraid, and bowed down their faces to the earth, they
said unto them, "Why seek ye the living among the dead?"

లూకా 24:10– [6]"ఆయన ఇక్కడలేడు, ఆయన లేచియున్నాడు; ఆయన ఇంక గలిలయలో ఉండి నప్పుడు
[7]"మనుష్యకుమారుడు పాపిష్ఠులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువవేయబడి, మూడవ దినమందు
లేవవలసియున్నదని" ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొనుడని" వారితో చెప్పెను. [8]అప్పుడు
వారాయన మాటలు జ్ఞాపకము చేసికొని [9]సమాధి యొద్దనుండి తిరిగి వెళ్లి యీ సంగతులన్నియు
పదునొకండుగురు శిష్యులకును, తక్కినవారికందరికిని తెలియజేసిరి. [10]ఈ సంగతులు అపొస్తలులతో చెప్పిన
వారెవరనగా **మగ్దలేనే మరియ**యు, యోహన్నయు, యాకోబు తల్లియైన మరియయు వారితో కూడ ఉన్న యితర
స్త్రీలును. [11]అయితే వారి మాటలు వీరి దృష్టికి వెఱ్ఱిమాటలుగా కనబడెను గనుక వీరు వారి మాటలు నమ్మలేదు.
[12]అయితే పేతురు లేచి, సమాధి యొద్దకు పరుగెత్తికొనిపోయి వంగిచూడగా, నారబట్టలు మాత్రము విడిగా
కనబడెను. అతడు జరిగినదానిని గూర్చి ఆశ్చర్యపడుచు ఇంటికి వెళ్లెను.

Luke 24:10– [6]He is not here, but is risen: remember how he spake unto you when
he was yet in Galilee, [7]Saying, The Son of man must be delivered into the hands of
sinful men, and be crucified, and the third day rise again. [8]And they remembered
his words, [9]And returned from the sepulchre, and told all these things unto the
eleven, and to all the rest. [10]It was Mary Magdalene, and Joanna, and Mary the
mother of James, and other women that were with them, which told these things
unto the apostles. [11]And their words seemed to them as idle tales, and they believed
them not. [12]Then arose Peter, and ran unto the sepulchre; and stooping down, he
beheld the linen clothes laid by themselves, and departed, wondering in himself at
that which was come to pass.

యోహాను 19:25– [23]సైనికులు యేసును సిలువవేసిన తరువాత ఆయన వస్త్ర ములు తీసికొని, యొక్కొక్క
సైనికునికి ఒక్కొక భాగము వచ్చునట్లు వాటిని నాలుగు భాగములు చేసిరి. ఆయన అంగీనికూడ తీసికొని, ఆ అంగీ
కుట్టులేక పైనుండి యావత్తు నేయబడినది గనుక [24]వారు దానిని చింపక అది ఎవనికి వచ్చునో అని
దానికోసరము చీట్లు వేయుదమని యొకరితో ఒకరు చెప్పుకొనిరి. వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా
అంగీ కోసరము చీట్లు వేసిరి అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను;ఇందుకే సైని కులు ఈలాగు చేసిరి.
[25]ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపా భార్యయైన మరియయు, **మగ్దలేనే మరియ**యు యేసు

సిలువయొద్ద నిలుచుండిరి. 26యేసు తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి “అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను,”

John 19:25– 23Then the soldiers, when they had crucified Jesus, took his garments, and made four parts, to every soldier a part; and also his coat: now the coat was without seam, woven from the top throughout. 24They said therefore among themselves, Let us not rend it, but cast lots for it, whose it shall be: that the scripture might be fulfilled, which saith, They parted my raiment among them, and for my vesture they did cast lots. These things therefore the soldiers did. 25Now there stood by the cross of Jesus his mother, and his mother's sister, Mary the wife of Cleophas, and Mary Magdalene. 26When Jesus therefore saw his mother, and the disciple standing by, whom he loved, he saith unto his mother, “Woman, behold thy son!”

యోహాను 20:1– ఆదివారమున ఇంకను చీకటిగా ఉన్నప్పుడు **మగ్దలేనే మరియ** పెందలకడ సమాధియొద్దకు వచ్చి, సమాధి మీద ఉండిన రాయి తీయబడియుండుట చూచెను. 2గనుక ఆమె పరుగెత్తికొని సీమోను పేతురునొద్దకును, యేసు ప్రేమించిన ఆ మరియొక శిష్యునియొద్దకును వచ్చి “ప్రభువును సమాధిలోనుండి యెత్తికొనిపోయిరి, ఆయనను ఎక్కడ ఉంచిరో యెరుగమని” చెప్పెను. 3కాబట్టి పేతురును ఆ శిష్యుడును బయలుదేరి సమాధియొద్దకు వచ్చిరి.

John 20:1– The first day of the week cometh Mary Magdalene early, when it was yet dark, unto the sepulchre, and seeth the stone taken away from the sepulchre. 2Then she runneth, and cometh to Simon Peter, and to the other disciple, whom Jesus loved, and saith unto them, “They have taken away the LORD out of the sepulchre, and we know not where they have laid him.” 3Peter therefore went forth, and that other disciple, and came to the sepulchre.

యోహాను 20:11– 10అంతట ఆ శిష్యులు తిరిగి తమ వారియొద్దకు వెళ్లిపోయిరి. 11అయితే **మరియ** సమాధి బయట నిలిచి యేడ్చు చుండెను. ఆమె ఏడ్చుచు సమాధిలో వంగి చూడగా, 12తెల్లని వస్త్రములు ధరించిన యిద్దరు దేవదూతలు యేసు దేహము ఉంచబడిన స్థలములో తలవైపున ఒకడును కాళ్లవైపున ఒకడును కూర్చుండుట కనబడెను. 13వారు “అమ్మా, యెందుకు ఏడ్చుచున్నావని” ఆమెను అడుగగా; ఆమె “నా ప్రభువును ఎవరో యెత్తికొని పోయిరి; ఆయనను ఎక్కడ ఉంచిరో నాకు తెలియలేదని” చెప్పెను. 14ఆమె యీ మాట చెప్పి

వెనుకతట్టు తిరిగి, యేసు నిలిచియుండుట చూచెను గాని ఆయన యేసు అని గుర్తుపట్టలేదు. 15యేసు “అమ్మా,
యందుకు ఏడ్చుచున్నావు, ఎవనిని వెదకు చున్నావు?” అని ఆమెను అడుగగా; ఆమె ఆయన తోటమాలి అనుకొని
“అయ్యా, నీవు ఆయనను మోసికొని పోయినయెడల ఆయనను ఎక్కడ ఉంచితివో నాతో చెప్పుము, నేను ఆయనను
ఎత్తికొని పోదునని” చెప్పెను. 16యేసు ఆమెను చూచి “**మరియా**” అని పిలిచెను. ఆమె ఆయనవైపు తిరిగి
ఆయనను హెబ్రీ భాషతో “రబ్బూనీ” అని పిలిచెను. ఆ మాటకు బోధకుడని అర్థము. 17యేసు ఆమెతో “నేను
ఇంకను తండ్రియొద్దకు ఎక్కిపోలేదు గనుక నన్ను ముట్టుకొనవద్దు; అయితే నా సహోదరులయొద్దకు వెళ్లి “నా
తండ్రియు మీ తండ్రియు, నా దేవుడును మీ దేవుడునైన వాని యొద్దకు ఎక్కిపోవు చున్నానని” వారితో
చెప్పుమనెను.” 18**మగ్దలేనే మరియ** వచ్చి “నేను ప్రభువును చూచితిని, ఆయన నాతో ఈ మాటలు చెప్పెనని”
శిష్యులకు తెలియజేసెను.

John 20:11– 10Then the disciples went away again unto their own home.
11But Mary stood without at the sepulchre weeping: and as she wept, she stooped
down, and looked into the sepulchre, 12And seeth two angels in white sitting, the
one at the head, and the other at the feet, where the body of Jesus had lain. 13And
they say unto her, “Woman, why weepest thou?” She saith unto them, “Because they
have taken away my LORD, and I know not where they have laid him.” 14And when
she had thus said, she turned herself back, and saw Jesus standing, and knew not
that it was Jesus. 15Jesus saith unto her, “Woman, why weepest thou? whom seekest
thou?” She, supposing him to be the gardener, saith unto him, “Sir, if thou have
borne him hence, tell me where thou hast laid him, and I will take him away.”
16Jesus saith unto her, “Mary.” She turned herself, and saith unto him, “Rabboni;”
which is to say, Master. 17Jesus saith unto her, “Touch me not; for I am not yet
ascended to my Father: but go to my brethren, and say unto them, “I ascend unto
my Father, and your Father; and to my God, and your God.””
18Mary Magdalene came and told the disciples that she had seen the LORD, and
that he had spoken these things unto her.

లూకా 7:37–(*ఇక్కడి స్త్రీ మగ్దలేనే మరియయే అనుదానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి*) 34“మనుష్య
కుమారుడు తినుచును, త్రాగుచును వచ్చెను గనుక మీరు “ఇదిగో వీడు తిండిపోతును మద్యపానియు,
సుంకరులకును పాపులకును స్నేహితుడును” అనుచున్నారు. 35అయినను జ్ఞానము జ్ఞానమని దాని

సంబంధులందరినిబట్టి తీర్పుపొందుననెను." 36పరిసయ్యులలో ఒకడు తనతో కూడ భోజనము చేయ వలెనని
ఆయననడిగెను. ఆయన ఆ పరిసయ్యుని యింటికి వెళ్లి, భోజనపంక్తిని కూర్చుండగా 37ఆ ఊరిలో ఉన్న
పాపాత్మురాలైన యొక స్త్రీ, యేసు పరిసయ్యుని యింట భోజనమునకు కూర్చున్నాడని తెలిసికొని, యొక బుడ్డిలో
అత్తరు తీసికొనివచ్చి 38వెనుకతట్టు ఆయన పాదములయొద్ద నిలువబడి, యేడ్చుచు కన్నీళ్లతో ఆయన
పాదములను తడిపి, తన తలవెండ్రుకలతో తుడిచి, ఆయన పాదము లను ముద్దుపెట్టుకొని, ఆ అత్తరు వాటికి
పూసెను. 39ఆయనను పిలిచిన పరిసయ్యుడు అది చూచి 'ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన యీ
స్త్రీ ఎవతెయో ఎటువంటిదో యెరిగియుండును; ఇది పాపాత్మురాలు' అని తనలో తాననుకొనెను. 40అందుకు
యేసు "సీమోనూ, నీతో ఒక మాట చెప్పవలెనని యున్నానని" అతనితో అనగా అతడు "బోధకుడా, చెప్పుమనెను."
41అప్పుడు యేసు "అప్పు ఇచ్చు ఒకనికి ఇద్దరు ఋణస్థులుండిరి. వారిలో ఒకడు ఐదువందల దేనారములును
మరియొకడు ఏబది దేనారములును అచ్చియుండిరి. 42ఆ అప్పు తీర్చుటకు వారియొద్ద ఏమియు లేకపోయెను
గనుక అతడు వారిద్దరిని క్షమించెను. కాబట్టి వీరిలో ఎవడు అతని ఎక్కువగా ప్రేమించునో చెప్పుమని" అడిగెను.
43అందుకు సీమోను "అతడెవనికి ఎక్కువ క్షమించెనో వాడే అని నాకుతోచుచున్నదని" చెప్పగా ఆయన "నీవు
సరిగా యోచించితివని" అతనితో చెప్పి 44ఆ స్త్రీ వైపు తిరిగి, సీమోనుతో ఇట్లనెను "ఈ స్త్రీని చూచుచున్నావే, నేను
నీ యింటిలోనికి రాగా నీవు నా పాదములకు నీళ్లియ్య లేదు గాని, యీమె తన కన్నీళ్లతో నా పాదములను తడిపి
తన తలవెండ్రుకలతో తుడిచెను. 45నీవు నన్ను ముద్దుపెట్టుకొనలేదు గాని, నేను లోపలికి వచ్చినప్పటి నుండి
యీమె **నా పాదములు ముద్దుపెట్టు కొనుట** మానలేదు. 46నీవు నూనెతో నా తల అంటలేదు గాని ఈమె నా
పాదములకు అత్తరు పూసెను. 47ఆమె విస్తారముగా ప్రేమించెను గనుక ఆమెయొక్క విస్తార పాపములు
క్షమించబడెనని నీతో చెప్పుచున్నాను. ఎవనికి కొంచెముగా క్షమింపబడునో, వాడు కొంచెముగా ప్రేమించు" నని
చెప్పి 48"నీ పాపములు క్షమింప బడియున్నవి" అని ఆమెతో అనెను. 49అప్పుడాయనతో కూడ భోజన పంక్తిని
కూర్చుండినవారు 'పాపములు క్షమించుచున్న యితడెవడని' తమలోతాము అను కొనసాగిరి. 50అందుకాయన
"నీ విశ్వాసము నిన్ను రక్షించెను, సమాధానము గలదానవై వెళ్లుమని" ఆ స్త్రీతో చెప్పెను.

Luke 7:37–(*There are differing opinions regarding the women here indeed being
Mary Magdalene*) 34The Son of man is come eating and drinking; and ye say,
"Behold a gluttonous man, and a winebibber, a friend of publicans and sinners!
35But wisdom is justified of all her children." 36And one of the Pharisees desired
him that he would eat with him. And he went into the Pharisee's house, and sat
down to meat. 37And, behold, a woman in the city, which was a sinner, when she
knew that Jesus sat at meat in the Pharisee's house, brought an alabaster box of
ointment, 38And stood at his feet behind him weeping, and began to wash his feet

with tears, and did wipe them with the hairs of her head, and kissed his feet, and
anointed them with the ointment. 39 Now when the Pharisee which had bidden him
saw it, he spake within himself, saying, ‘This man, if he were a prophet, would have
known who and what manner of woman this is that toucheth him: for she is a sinner.’
40 And Jesus answering said unto him, “Simon, I have somewhat to say unto
thee.” And he saith, “Master, say on.” 41 “There was a certain creditor which had
two debtors: the one owed five hundred pence, and the other fifty. 42 And when they
had nothing to pay, he frankly forgave them both. Tell me therefore, which of them
will love him most?” 43 Simon answered and said, “I suppose that he, to whom he
forgave most.” And he said unto him, “Thou hast rightly judged.” 44 And he turned
to the woman, and said unto Simon, “Seest thou this woman? I entered into thine
house, thou gavest me no water for my feet: but she hath washed my feet with tears,
and wiped them with the hairs of her head. 45 Thou gavest me no kiss: but this
woman since the time I came in hath not ceased to kiss my feet. 46 My head with oil
thou didst not anoint: but this woman hath anointed my feet with ointment.
47 Wherefore I say unto thee, Her sins, which are many, are forgiven; for she loved
much: but to whom little is forgiven, the same loveth little.” 48 And he said unto her,
“Thy sins are forgiven.” 49 And they that sat at meat with him began to say within
themselves, ‘Who is this that forgiveth sins also?’ 50 And he said to the woman, “Thy
faith hath saved thee; go in peace.”

END

గ్నోస్టిక్ సువార్తలలో మగ్దలేనే మరియ / Instances of Mary Magdalene in Gnostic Gospels

- పృథ్వీరాజ్

తోమా 21– *20* శిష్యులు యేసుతో, "పరలోక రాజ్యము ఎలా ఉంటుందో మాకు చెప్పు" అన్నారు. అతను వారితో, "ఇది ఆవ విత్తనము వంటిది. ఇది అన్ని గింజల్లో చిన్నది. కానీ ఇది దున్నిననేలమీద పడినప్పుడు, ఇది ఒక గొప్ప మొక్కను ఉత్పత్తి చేయును మరియు ఆకాశపక్షులకు ఆశ్రయముగా మారును." *21* **మరియ** యేసుతో, "నీ శిష్యులు ఎవరివంటివారు?" అని అడిగింది. ఆయన ఇలా ఇన్నాడు: "వారు తమది కాని పొలములో స్థిరపడిన బాలురవంటి వారు. ఆ పొలము యొక్క యజమానులు రాగానే వారు "మన పొలం తిరిగి తెచ్చుకొనెదము" అని అందురు. వారు(యజమానులు) తమ(పిల్లల) పొలాన్ని తిరిగి ఇవ్వడానికి మరియు దానిని వారికి(పిల్లలకి) తిరిగి ఇవ్వడానికి వారు(పిల్లలు) వారి(యజమానుల) సమక్షంలో బట్టలు విప్పెదరు, అందుకే నేను చెప్పుచున్నాను, దొంగ వచ్చుచున్నాడని ఇంటి యజమానికి తెలిసిన, వాడు రాకముందే అతడు తన జాగరణని ప్రారంభించును. మరియు అతని వస్తువులను తీసుకువెళ్లనట్లు అతని సంస్థానములోని అతని ఇంటిలోనికి వాడిని త్రవ్వనివ్వడు. కాబట్టి మీరు లోకము పట్ల జాగ్రత్తగా ఉండుడి. మీరు గొప్ప శక్తిని మీకు ఆయుధముగా ధరించుకొనుడి, లేనిచో దొంగలు మీ యొద్దకు రావడానికి మార్గమును కనుగొందురు, ఎందుకంటే మీరు ఊహించే కష్టము (తప్పకుండా) కార్యరూపము దాల్చును. మీ మధ్యలో అవగాహన ఉన్న వ్యక్తిని ఉండనివ్వుడి. ధాన్యము పండినప్పుడు, అతను తన కొడవలిని చేతిలో పట్టుకుని త్వరగా వచ్చి దానిని కోయును. వినుటకు చెవులుగలవాడు వినునుగాక."

Thomas 21– *20* The disciples said to Jesus, "Tell us what the kingdom of heaven is like." He said to them, "It is like a mustard seed. It is the smallest of all seeds. But when it falls on tilled soil, it produces a great plant and becomes a shelter for birds of the sky." *21* Mary said to Jesus, "Whom are your disciples like?" He said, "They are like children who have settled in a field which is not theirs. When the owners of the field come, they will say, 'Let us have back our field.' They (will) undress in their presence in order to let them have back their field and to give it back to them. Therefore I say, if the owner of a house knows that the thief is coming, he will begin his vigil before he comes and will not let him dig through into his house of his domain to carry away his goods. You, then, be on your guard against the world. Arm yourselves with great strength lest the robbers find a way to come to you, for the difficulty which you expect will (surely) materialize. Let there be among you a man

of understanding. When the grain ripened, he came quickly with his sickle in his hand and reaped it. Whoever has ears to hear, let him hear."

తోమా 114– *113* ఆయన శిష్యులు ఆయనతో, "రాజ్యము ఎప్పుడు వచ్చును?" అని అడిగారు.

"అది దాని కొరకు ఎదురుచూచుట వలన రాదు. అది 'ఇదిగో ఇక్కడ' లేదా 'అదిగో అక్కడ' అని చెప్పే ప్రకారము కాదు. అంతకంటెను, తండ్రి రాజ్యము భూమిపై విస్తరించి ఉన్నది, మరియు మనుష్యులు దానిని చూడరు." *114* సీమోను పేతురు ఆయనతో, "**మరియ** మనల్ని విడిచిపెట్టనివ్వండి, ఎందుకంటే స్త్రీలు జీవమునకు అర్హులు కారు" అని అన్నాడు. యేసు ఇలా చెప్పెను: "ఆమె కూడా మీ మగవారిని పోలిన జీవించే ఆత్మగా తయారయ్యేలా ఆమెను మగవాడిగా చేయడానికి నేనే ఆమెను నడిపించెదను. ఎందుకంటే తనను తాను మగవాడిగా చేసుకునే ప్రతి స్త్రీ పరలోక రాజ్యములో ప్రవేశించును."

Thomas 114– *113* His disciples said to him, "When will the kingdom come?"

"It will not come by waiting for it. It will not be a matter of saying 'here it is' or 'there it is.' Rather, the kingdom of the father is spread out upon the earth, and men do not see it." *114* Simon Peter said to him, "Let Mary leave us, for women are not worthy of life." Jesus said, "I myself shall lead her in order to make her male, so that she too may become a living spirit resembling you males. For every woman who will make herself male will enter the kingdom of heaven."

ఫిలిప్పు 59– *58* తండ్రి కొడుకుని చేయును, కానీ కొడుకు కొడుకును కనుట అసాధ్యము, ఎందుకంటే పుట్టిన వ్యక్తికి (పుత్రులు) పుట్టడం అసాధ్యము; కొడుకు సోదరులను కనును, కొడుకులను కాదు. లోకములో జన్మించిన వారందరూ భౌతికముగా జన్మించినవారు, మరియు [...] లో ఉన్న ఇతరులు ఆయన ద్వారా పుట్టారు [...] అక్కడ మనుష్యుని [...] లోపల [...] స్వర్గపు స్థలంలో [...] నోటి నుండి దాని [...] అక్కడ నుండి వాక్యము వెలువడెను. *59* వారు నోటి నుండి పోషణ పొంది పరిపూర్ణులు అవుతారు. పరిపూర్ణమైనవారు ముద్దు ద్వారా గర్భము దాల్చబడును మరియు జన్మించును. ఇందుమూలము గానే మనము కూడా ఒకరినొకరు ముద్దు పెట్టుకుంటాము, ఒకరిలో ఉన్న దయ నుండి ఒకరు గర్భము దాల్చుకుంటాము.

ఎల్లవేళలా ప్రభువుతో ప్రయాణించిన వారు ముగ్గురు కలరు: ఆయన తల్లి మరియ, ఆమె సోదరి, మరియు ఆయన **సహచారిణి** అని పిలువబడే **మగ్దలేనే**; ఎందుకంటే **మరియ** ఆయన సోదరి, ఆయన తల్లి మరియు ఆయన **భాగస్వామి**.

Philip 59– *58* The father makes a son, but it's impossible for a son to make a son, because it's impossible for someone who's been born to beget (sons); the son begets

brothers, not sons. All who are begotten in the world are begotten physically, and the others in [...] are begotten by him [...] out there to the human [...] in the [...] heavenly place [...] it from the mouth [...] the Word came out from there *59* they would be nourished from the mouth [and] become perfect. The perfect are conceived and begotten through a kiss. Because of this we kiss each other too, conceiving from the grace within each other.

There were three who traveled with the Lord all the time: His mother Mary, her sister, and **Magdalene**, who is called **his companion**; because Mary is his sister, his mother, and **his partner**.

ఫిలిప్పు 63– ప్రభువు లేవి అద్దకము వేసే చోటికి వెళ్ళాడు. ఆయన డెబ్బది రెండు రంగులను తీసుకొని వాటిని తొట్టిలోకి విసిరాడు. ఆయన వాటన్నిటినీ తెల్లగా బయటకు తీసుకువచ్చి, "మనుష్యకుమారుడు రంగరిగా వచ్చిన మార్గము ఇదే" అని చెప్పాడు.

"వంధ్య" అని పిలువబడే జ్ఞానము [దూతల యొక్క] తల్లి మరియు **మగ్దలేనే** [... **మరియ**] యొక్క సహచరుడు, శిష్యుల కంటే ఎక్కువగా [...ఆమెను ప్రేమించెను] [... ఆయన] ఆమెను ఆమెయొక్క [...] పై [... చాలా] సార్లు ముద్దుపెట్టుకున్నాడు. మిగిలిన [...] ***64*** [...] వారు ఆయనను "మా అందరికంటే నువ్వు ఆమెను ఎందుకు ఎక్కువగా ప్రేమిస్తున్నావు?" అని అడిగారు. రక్షకుడు వారికి ప్రత్యుత్తరముగా పలికెను, "నేను ఆమెలాగా మిమ్మును ఎందుకు ప్రేమించలేదు? అంధుడైన ఒకడు మరియు చూసేవాడు ఇద్దరూ చీకటిలో ఉన్నప్పుడు, వారు ఒకరికొకరు భిన్నమైనవారు కారు, వెలుగు వచ్చినప్పుడు, చూడగలిగిన వాడు వెలుగును చూచును, గుడ్డివాడు చీకటిలోనే మిగిలిపోవును."

ప్రభువు చెప్పెను: "ఉన్నవారికి ముందు ఉన్నవాడు ధన్యుడు, ఎందుకంటే ఉన్నవారు ఉనికిలో ఉండిరి మరియు ఇకపై ఉనికిలో ఉండును."

Philip 63– The Lord went into Levi's place of dyeing. He took seventy-two colors and threw them into the vat. He brought all of them out white and said, "That's the way the Son of Humanity has come [as] a dyer."

The Wisdom who is called "the barren" is the Mother [of the angels] and [the] companion of the [... Mary] Magdalene [... loved her] more than the disciples [... he] kissed her on her [... many] times. The rest of [...] *64* [...] they said to him, "Why do you love her more than all of us?" The Savior said to them in reply, "Why

don't I love you like her? When a person who's blind and one who sees are both in the dark, they're no different from one another. When the light comes, the one who sees will see the light, and the one who's blind will remain in the dark."

The Lord said, "Blessed is the one who exists before existing, because they who exist did exist, and will exist."

పేతురు 50– *50* ఇప్పుడు ప్రభువు దినమున తెల్లవారుచుండగా, ప్రభువు యొక్క శిష్యురాలైన **మగ్దలేనే మరియ** యూదులకు భయపడి (వారు కోపంతో రగిలిపోయారు కాబట్టి) ప్రభువు సమాధి యొద్ద స్త్రీలు చనిపోయిన తమ ప్రియమైన వారి కోసం వాడుకప్రకారము చేసే పనిని చేయలేదు.

51 ఆమె తన స్నేహితులను తనతో తీసుకొని, ఆయనను ఉంచిన సమాధికి వెళ్ళింది. *52* యూదులు తమను చూచెదరేమోనని భయపడుచు ఇలా చెప్పుకొనుచుండెను: "ఆయన సిలువ వేయబడిన రోజున మనము ఏడ్చి దుఃఖపడలేకపోతే ఇప్పుడయినా మనము ఆయన సమాధిపై దీనిని చేసెదము. *53* అయితే, మనము లోపలికి వెళ్లి, ఆయన యొద్ద కూర్చొని, మన విధులను నిర్వర్తించునట్లు సమాధి ద్వారము యొద్ద ఉంచబడిన రాయిని మన కోసము ఎవరు అవతలకి దొర్లించెదరు? *54* ఎందుకంటే అది చాలా గొప్ప రాయి, పైగా ఎవరైనా మనలను చూచునేమో అని భయపడుచుంటిమి. ఒకవేళ (రాయిని దొర్లించుట)మనకు కుదరకపోతే, కనీసం మనం ఆయన జ్ఞాపకార్థము ఏమి తీసుకువస్తున్నామో వాటిని తలుపు యొద్ద ఉంచెదము, మరియు మనము తిరిగి మన ఇంటికి చేరే వరకు ఏడ్చెదము, దుఃఖపడెదము."

55 మరియు వారు వెళ్లగా, సమాధి తెరవబడియుండెనని వారు కనుగొనెను. మరియు వారు సమీపించగా, వారు వంగి, అక్కడ నిశ్చితమైన ఒక యువకుడు సమాధి మధ్యలో కూర్చొనియుండుట చూచిరి. అతను పొడవాటి, మెరిసే వస్త్రాన్ని ధరించి అందంగా ఉన్నాడు. అతను వారితో, *56* "మీరు ఎందుకు వచ్చారు? మీరు ఎవరిని వెతుకుతున్నారు? సిలువ వేయబడిన వాడిని కాదుకదా? అతను లేచి వెళ్లిపోయాడు. కానీ మీరు నమ్మకపోతే, వంగి అతను ఎక్కడ పరుండెనో అక్కడ అతను లేడని చూడుడి. ఎందుకంటే అతను లేచి ఎక్కడ నుండి వచ్చెనో అక్కడికి వెళ్లెను."

57 అప్పుడు ఆ స్త్రీలు భయపడి పారిపోయారు.

58 ఇది పులియని రొట్టెల ఆఖరి రోజు, మరియు పండుగ ముగిసిపోయినందున చాలా మంది ప్రజలు తమ ఇండ్లకు తిరిగి వెళ్లిపోవుచుండిరి,. *59* కానీ మేము, ప్రభువు యొక్క పన్నెండు మంది శిష్యులము, ఏడ్చుచుంటిమి మరియు దుఃఖపడుచుంటిమి, మరియు మాలో ప్రతి ఒక్కరూ జరిగిన దానిని బట్టి దుఃఖపడుతూ ఇంటికి తిరిగి వచ్చితిమి. *60* అయితే, సీమోను పేతురను నేను, నా సోదరుడు అంద్రెయ మా వలలు పట్టుకుని సముద్రమునకు వెళ్లితిమి. మరియు అల్ఫయి కుమారుడైన లేవి మాతో ఉన్నాడు, అతనిని ప్రభువు. . .

Peter 50– 50 Now at dawn on the Lord's day, Mary Magdalene, a disciple of the Lord, afraid because of the Jews (since they were inflamed by anger), had not done at the Lord's grave what women are accustomed to do for their loved ones who've died.

51 Taking her friends with her, she went to the grave where he was laid. *52* And they were afraid lest the Jews might see them, and were saying, "If on the day he was crucified we weren't able to weep and mourn, even now we might do this on his grave. *53* But who will roll away for us the stone that has been placed at the door of the grave so that we might go in, sit by him, and do our duties? *54* Because the stone is great, and we're afraid lest someone sees us. And if we aren't able, at least let's place at the door what we're bringing in memory of him, and we'll weep and mourn until we return to our house."

55 And having gone, they found the tomb had been opened. And having approached, they bent down and saw there a certain young man sitting in the middle of the tomb. He was beautiful, having clothed himself with a long, shining robe. He said to them, *56* "Why did you come? Whom do you seek? Not that one who was crucified? He arose and went away. But if you don't believe, bend down and see where he was lying, that he's not there, because he arose and went to where he came from."

57 Then the women were afraid, and fled.

58 Now it was the last day of the Unleavened Bread, and many people were leaving, returning to their houses, the festival being over. *59* But we, the twelve disciples of the Lord, were weeping and grieving, and each of us grieving because of what had happened, returned home. *60* But I, Simon Peter, and my brother Andrew, having taken our nets, went off to the sea. And with us was Levi, the son of Alphaeus, whom the Lord . . .

END